


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

# నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం 15 డిసెంబర్ 2024 5 పేజీలు



### సంక్షేమ హాస్టళ్లలో అట్టహాసంగా

## కామన్ డైట్ ప్లాన్ ప్రారంభం

**- కోటయ్యక్యాంప్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో లాంఛనంగా ప్రారంభించిన కలెక్టర్**

**- కోటగల్లీ బీసీ, ఎస్సీ బాలికల వసతి గృహాలు తనిఖీ**

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్లో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఒకే విధమైన డైట్ ప్లాన్‌ను ప్రవేశపెట్టగా జిల్లాల్లోని వివిధ వసతి గృహాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు శనివారం ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వర్ని మండలం కోటయ్య క్యాంప్ లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో కామన్ డైట్ ప్లాన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. పాఠశాలలోని స్టోర్ రూంను సందర్శించి, కూరగాయలు, సరుకులు, ఆహార పదార్థాలను పరిశీలించారు. సన్నబియ్యం, విజయ డెయిరీ పాల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వపరంగా ఉచితంగా అందిస్తున్న యూనిఫామ్‌లు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు పరిశీలించారు.





లైబ్రరీలో అందుబాటులో ఉంచిన పుస్తకాలను, హెల్త్ కేర్ రూమ్ లో సదుపాయాలు, ఔషధాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పాఠశాలలో అదనపు సదుపాయాలు అవసరం ఉన్నాయని గుర్తించిన కలెక్టర్, మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఉద్బోధించారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను (మిగతా 2లో)

### వసతి గృహాలలో మౌలిక సౌకర్యాలపైన

## ప్రభుత్వం దృష్టి పెట్టాలి

**- వసతి గృహ విద్యార్థులకు చెల్లించే మెస్ ఛార్జీలలో సగం వాటా కేంద్ర ప్రభుత్వానిదే**

**- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ**

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**



నాల్కల్ రోడ్ లోని పీఎఫ్ ఆఫీస్ పక్కన ఉన్న ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అడిషనల్ కలెక్టర్ అంకిత్ గారితో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటాడుతు గతంలో అర్బన్‌లో వసతి గృహాలను సందర్శించిన సమయంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని సాలి సాలని మెస్ ఛార్జిల వాళ్ళ విద్యార్థులు నష్టపోతున్నారని మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేయడం జరిగిందని, అందుకు అనుగుణంగా ఈ రోజు రాష్ట్రప్రభుత్వం వసతి గృహాల డైట్ చార్జీలు 40% పెంచడం అభినందించదగ్గ విషయమే అయినా ప్రస్తుతం ఉన్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఇంకో 20% పెంచే పునరాలోచన రాష్ట్ర ప్రభుత్వం చేయాలనీ విజ్ఞప్తి



(మిగతా 2లో)

## నకిలీ నోట్ల తయారీ ముఠా అరెస్ట్

- బాన్సువాడ లో పట్టుబడ్డ 30 లక్షల విలువ చేసే 500 నోట్ల నకిలీ కరెన్సీ
- హైదరాబాద్ లో 26.90 లక్షల కరెన్సీ.
- చుట్టూ పక్కల గ్రామాల్లో చలామణి
- పట్టుబడ్డ నకిలీ నోట్లు, ప్రింటింగ్ మెషిన్లను స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ కి పంపినట్టు ఎస్పీ వెల్లడి



**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

నకిలీ కరెన్సీ తయారు చేస్తూ చలామణి చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు పట్టుకున్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ సింధూశర్మ వివరాలు వెల్లడించారు. బాన్సువాడ పోలీసులు శుక్రవారం కొయ్యగుట్ట వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి కొందరు పారిపోతుండగా (మిగతా 2లో)



### నూతనంగా ప్రారంభించిన

## కామన్ డైట్ సద్వినియోగం చేసుకోవాలి

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్**

2లో

**సూర్య, కామారెడ్డి బ్యూరో**







## నేడే గ్రూప్ - 2 పరీక్ష..

- కామారెడ్డి లో 19 పరీక్ష కేంద్రాల ఏర్పాటు..
- హాజరు కానున్న 8085 అభ్యర్థులు
- అభ్యర్థులకు పలు సూచనలు

2లో

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



# సంక్షేమ హాస్టళ్లలో అట్టహాసంగా కామన్ డైట్ ప్లాన్ ప్రారంభం

(మొదటి పేజి తరువాయి)

సద్వినియోగం చేసుకుని, ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకు సాగాలన్నారు. అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు వీలుగా ప్రభుత్వం కామన్ డైట్ ప్లాన్ ను ప్రారంభించిందని తెలిపారు. వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలను, 200 శాతం కాస్మొటిక్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు. తద్వారా పిల్లలకు పోషకాలతో కూడిన బలవర్ధక ఆహారం అందాలని, వారు మరింత మెరుగైన విద్యను అభ్యసించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. గణితం, ఆంగ్లం సబ్జెక్టులు అంటే భయాన్ని విడనాడాలని, పాఠాలు అర్థం కాకపోతే సంకోచించకుండా ఉపాధ్యాయులను అడిగి సందేహాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటున్నామనే భావనను దరి చేరనివ్వకుండా ఏకాగ్రతతో చదువుకుని జీవితంలో స్థిరపడడం ద్వారా కన్నవారి కలలు నిజం చేయాలని, గురువులకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. భవిష్యత్తులో ఎంత ఎత్తుకు ఎదిగినా, తల్లిదండ్రులను మర్చిపోకుండా వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. కాగా, జిల్లా వ్యాప్తంగా గల అన్ని సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలను ఇకనుండి అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేస్తారని కలెక్టర్ తెలిపారు. కొత్త డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా? పరిశుభ్రతను పాటిస్తూ నాణ్యమైన ఆహార పదార్థాలు వినియోగిస్తున్నారా లేదా అన్నది పరిశీలిస్తారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపజేశాయి. అంతకుముందు కలెక్టర్ జిల్లా కేంద్రంలోని కోటగల్లీలో గల బీసీ, ఎస్సీ బాలికల వసతి గృహాలను తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా బీసీ సంక్షేమ సహాయ అధికారి నర్సయ్య, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి భూమయ్య, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఏ.ఓ బి.సహదేవ్, సంక్షేమ వసతి గృహాల నిర్వాహకులు రాధారాణి, కల్పన తదితరులు ఉన్నారు.

# నేడే గ్రూప్ - 2 పరీక్ష..



**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఈ ఆది, సోమవారాల్లో నిర్వహించబోతున్న గ్రూప్ - 2 పరీక్షకు కామారెడ్డి పట్టణంలో ఏర్పాటు చేసిన 19 సెంటర్లలో 8085 మంది అభ్యర్థులు పరీక్ష రాయబోతున్నారు. అందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తయినాయి. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జరిగే ఈ పరీక్షకు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి జిల్లా నోడల్ అధికారిగా, అదనపు ఎస్పీ నరసింహారెడ్డి పోలీస్ నోడల్ అధికారిగా, డా.కె.విజయ్ కుమార్ రీజనల్ కో ఆర్డినేటర్ గా, డా.వి.శంకరయ్య అసోసియేట్ రీజనల్ కో ఆర్డినేటర్ గా వ్యవహరిస్తున్నారు. 19 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 19 మంది అబ్జర్వర్లు, ఒక స్పెషల్ అబ్జర్వర్, నలుగురు రూట్ ఆఫీసర్లు, 63 మంది బయో మెట్రిక్ ఇన్విజిలేటర్లు, 360 మంది ఇన్విజిలేటర్లు, జిల్లా యంత్రాంగం నుంచి నలుగురు జాయింట్ రూట్ ఆఫీసర్లు, 9 మంది ఫ్లయింగ్ స్క్వాడ్స్, 90 మందికి పైగా ఐడెంటిఫికేషన్ అధికారులు,
100 కి పైగా పోలీసు సిబ్బంది విధుల్లో ఉంటారు.

**గ్రూప్ 2 పరీక్షకు 4 పేపర్లు.**

1 వ పేపర్ 15 డిసెంబర్ 2024 న ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:30 గం ల వరకు.
2 వ పేపర్ 15 డిసెంబర్ 2024 న మధ్యాహ్నం 3:00 నుండి 5:30 గం ల వరకు
3 వ పేపర్ 16 డిసెంబర్ 2024 న ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:30 గం ల వరకు
4 వ పేపర్ 16 డిసెంబర్ 2024 మధ్యాహ్నం 3:00 నుండి 5:30 గం ల వరకు ఉంటాయి.

- అభ్యర్థులను పరీక్షా కేంద్రం లోనికి ఉదయం పరీక్షకు 8.30 కు మధ్యాహ్నం పరీక్షకు 1.30 కి అనుమతిస్తారు. కనుక అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి సకాలంలో చేరుకోవాలి.
- ఉదయం పరీక్షకు 9:30 కు మధ్యాహ్నం పరీక్షకు 2.30 కు పరీక్షా కేంద్రం గేట్లు మూసి వేస్తారు. తర్వాత ఒక్క నిముషం ఆలస్యమైనా అభ్యర్థులను లోనికి అనుమతించరు.

**- అభ్యర్థులకు సూచనలు**

అభ్యర్థులు తమ వెంట పరీక్ష హాల్ టికెట్, బ్లాక్/ బ్లూ బాల్ పాయింట్ పెన్ తీసుకురావాలి. ఏదేని ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఆధార్/ డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డు/ పాన్ కార్డ్/పాస్ పోర్ట్ %వ్ఎ%.) తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలి. హాల్ టికెట్ పై కలర్ ఫోటో అతికించుకోవాలి. ఒకే హాల్ టికెట్ ను నాలుగు పరీక్షలకు ఉపయోగించాలి. పరీక్షా కేంద్రంలోకి బ్యాగులు, సెల్ ఫోన్లు, స్మార్ట్ ఫోన్లు, వాచ్ లు, క్యాలిక్యులేటర్లు, పర్సులు, ఇతర ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరు. అభ్యర్థులు చెప్పులు వేసుకొని రావాలి. బూట్లకు అనుమతి లేదు. అభ్యర్థి వివరాలు ముద్రించబడిన %బావీ=% పత్రంపై నలుపు/ నీలం బాల్ పాయింట్ పెన్నుతో బబ్లింగ్ చేయాలి. పరీక్షకు బయోమెట్రిక్ అటెండెన్స్ (వేలి ముద్రలు), ఫోటో తీసుకోవడం ద్వారా హాజరు నమోదు చేస్తారు. చేతి వేళ్ళకు మెహెందీ, టాటూలు పెట్టుకోవద్దు. చేతికి అవి ఉంటే బయోమెట్రిక్ పరికరం హాజరు గుర్తించదు.
- పరీక్ష వేళలో ప్రతీ అరగంటకొకసారి “బెల్” కొట్టిస్తారు. పరీక్ష పూర్తయ్యే వరకు వరకు ఎవరినీ బయటకు వదలరు. పరీక్ష పూర్తయిన తర్వాత అభ్యర్థులు తమ ప్రశ్నాపత్రాలను వెంట తీసుకెళ్లాలి.

# చదువు తో భవిష్యత్తు లో ఏదైనా సాధించవచ్చు

## - విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి - జిల్లా ఎస్పీ సింధు శర్మ

**సూర్య, కామారెడ్డి**

విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం పౌష్టికాహార ప్రణాళికను అమలు చేస్తూ, వారికి మంచి ఆరోగ్యం, భవిష్యత్తును అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నూతన మెను పట్టిక విధానం లో విద్యార్థుల కు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలనే ఉద్దేశ్యం తో రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు ఆశ్రమ పాఠశాలలు మోడల్ స్కూల్స్ లలో ప్రభుత్వం డైట్ చార్జీలు 40 శాతం పెంచి అన్ని సంక్షేమ హాస్టళ్లలో ఒకే విధమైన మెనూ పాటించాలని మరియు కాస్మోటిక్స్ చార్జీలు 200 శాతం పెంచి విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని కామన్ మెన్యూ కార్యక్రమం అమలు లో భాగంగా కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి లిమైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ కామారెడ్డిలి లో హాజరై



విద్యార్థుల తో మాట్లాడి అనంతరం విద్యార్థులకు అందిస్తున్న ఆహారం పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యా ర్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.... విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ మరియు మంచి నడవడికతో టీచర్ లు చెప్పే పాఠలు, మంచి విషయాలు శ్రద్ధ గా విని మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. జీవితంలో మంచిగా చదవడం వల్ల ఏదైనా సాధించవచ్చు అని ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు అన్నారు. చెడు అలవాట్లకు దూరంగా



ఉండాల న్నారు. సిబ్బంది తో మాట్లాడు తూ..〓ంసి డెన్షియల్ స్కూల్స్ విద్యార్థులకు నాణ్య మైన భోజనం అందించాలని ఎలాంటి పొరపాట్లు జరగ కుండా పరిశుభ్రత విషయం లో పలు జాగ్రత్తలు తీసుకోవాలని, వంటకు ఉపయోగించే నీటి ట్యాంక్ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలనీ సూచించారు. ఆమె వెంట సోషల్ వెల్ఫేర్ అధికారులు గురుకుల పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్స్ తదితరులు ఉన్నారు.

# నకిలీ నోట్ల తయారీ ముఠా అరెస్ట్

(మొదటి పేజి తరువాయి)

వారిని పట్టుకున్నారు. వారి వద్ద రూ.30 లక్షల విలువ చేసే రూ.500 నోట్ల నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ, రాజస్థాన్, కర్ణాటక, ఉత్తరాఖండ్, మహారాష్ట్రకు చెందిన 8 మంది ముఠాగా ఏర్పడి దందాకు పాల్పడుతున్నారు. వీరిలో తెలంగాణకు చెందిన రాజగోపాల్, కర్ణాటకకు చెందిన హుసేన్ పీరా నకిలీ నోట్లు తయారీ, చలామణిలో పెట్టుబడి పెట్టారు. కామారెడ్డి జిల్లాకు చెందిన కిరణ్ కుమార్, రమేశ్ గౌడ్, మహారాష్ట్రకు చెందిన అజయ్, ఈశ్వర్ నకిలీ నోట్లు చలామణి చేస్తున్నారు. హైదరాబాద్ లోని బోయిన్ పల్లిలో రూ.60 లక్షల రూ.500 నకిలీ నోట్లు ప్రింటింగ్ చేశారు. ఇందులో రూ.3లక్షలు బిచ్కుందకు చెందిన కిరణ్ కుమార్, బాన్సువాడకు చెందిన రమేశ్ గౌడ్ కు అప్పగించారు. వారు వాటిని చుట్టుపక్కల గ్రామాల్లో చలామణి చేశారు. మరో రూ.30 లక్షలను ఇవ్వడానికి హైదరాబాద్ నుంచి రాజగోపాల్ బాన్సువాడకు వచ్చాడు. అయితే అతడిని బాన్సువాడ బస్టాండులో దింపడానికి కిరణ్ కుమార్, రమేశ్ గౌడ్ లు కారులో బయలు దేరాగా కొయ్యగుట్ట వద్ద పోలీసులకు పట్టుబడ్డారు. రూ.30 లక్షలు స్వాధీనం చేసుకున్న పోలీసులు నిందితుల సమాచారం మేరకు హైదరాబాద్ లో తనిఖీలు చేపట్టి మిగతా రూ.26.90 లక్షల విలువైన రూ.500 నోట్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు రాజగోపాల్, హుసేన్ పీరా, కిరణ్ కుమార్, రాందాస్ గౌడ్, రాధాకృష్ణ, అజయ్ ఈశ్వర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా.. కమలేష్, సుఖ్ రాంలు పరారీలో ఉన్నారు. నిందితుల నుంచి రూ.56 లక్షల విలువ చేసే రూ.500 నకిలీ నోట్లు, కంప్యూటర్ పరికరాలు స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు.

# నూతనంగా ప్రారంభించిన కామన్ డైట్ సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

సంక్షేమ వసతి గృహల్లోని విద్యార్థులకు నూతనంగా ప్రారంభించిన కామన్ డైట్ సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా ఉన్నత చదువులు అభ్యసించి మంచి పదవుల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం పెద్దకొడప్గల్ తెలంగాణ సాంఘీక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలలో నూతన కామన్ డైట్ ను ప్రారంభించారు. తొలుత కలెక్టర్ కు విద్యార్థినులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలు అలరించాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 8 సంవత్స రాల అనంతరం ప్రభుత్వం డైట్ చార్జీలు 40 శాతం పెంచి అన్ని సంక్షేమ హాస్టళ్లలో ఒకే విధమైన మెనూ పాటించాలని తెలిపారు. అదేవిధంగా 16 సంవత్సరాల అనంతరం కాస్మోటిక్స్ చార్జీలు 200 శాతం పెంచిందని తెలి పారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకు ందని తెలిపారు. వారం మెనూలో మార్పులు తీసుకరావడం జరిగిందని, చికెన్, మటన్ వంటి పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించడంతో పాటు ఉన్నత విద్యను అభ్యసి ంచుటకు దోహదపడుతుందని అన్నారు. యంగ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా మద్నూర్ లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నా మని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు అందిపు చ్చుకొని ఉజ్వల భవిష్యత్తు సాధించాలని తెలిపారు. జిల్లా, మండల, ఇన్స్టిట్యూట్ వారీగా ఫుడ్ సేఫ్టీ కమిటీ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా కమిటీలు వంటలను రుచి చూసిన తర్వాతనే విద్యార్థులకు భోజనం అందిం చడం జరుగుతుందని తెలిపారు. మండల, జిల్లా టీమ్ లు కూడా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల పోషకులు, ప్రిన్సిపాల్, ఆర్సిఒ లు కూడా పర్యవేక్షిస్తూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అంది స్తున్నారా, లేదా పరిశీలించాలని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు అంది స్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం డార్మీటరీ, టాయిలెట్స్ లను పరిశీలించారు. అనంతరం రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీ ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి కిషన్, ప్రిన్సిపాల్ సునీత, తహసీల్దార్ దశరథ్, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# వసతి గృహాలలో మౌలిక సౌకర్యాల పైన ప్రభుత్వం దృష్టి పెట్టాలి.


(మొదటి పేజి తరువాయి)

చేసారు. గత ప్రభుత్వం హయాంలో సంక్షేమ హాస్టల్ల పరిస్థితి మురికి కుపాలుగా మారాయి అని, పురుగుల అన్నం తినాల్సిన పరిస్థితి ఉందని నేటికీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కూడా ఎటువంటి మార్పు లేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో ఆహారకల్తీతో అనేక మంది విద్యార్థులు హాస్పత్రుల పాలు కావడం జరిగిందని,అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. నిజామాబాదు అర్బన్ లో ఉన్న వసతి గృహలలో సరైన మౌలిక వసతులు లేవని విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని, మౌలిక వసతుల కల్పనకు రాష్ట్రప్రభుత్వం తగిన నిధులు విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు. వసతి గృహ విద్యార్థులకు బుక్స్ లేవని వార్డెన్, విద్యార్థులు ఎమ్మెల్యే గారికి తెలుపగ తన ట్రస్ట్ ధ్వరా బుక్స్ అయ్యే మొత్తాన్ని చెల్లిస్తాని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్, హాస్టల్ ఉపాధ్యాయులు, బీజేపీ కార్పొరేటర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలి

## - మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కాంగ్రెస్ అధ్యక్షులు కురుమ సాయిబాబా

**సూర్య ఎల్లారెడ్డి**



విద్యార్థులకు ఒక లక్ష్యం ఉండాలి లక్ష్యాన్ని దృష్టి లో పెట్టుకొని విద్యార్థులు ముందుకు సాగాలని ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కామన్ మెనూ డైట్ ప్రోగ్రాంను పట్టణంలోని సాంఘిక సంక్షేమ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యార్థులకు పెరిగిన మేనూ చార్జీల ప్రకారం భోజనం అందించాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యసాధన దిశగా ముందుకు వెళితే అనుకున్నది సాధించ వచ్చు నన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టు కుని తమ పిల్లలు బాగా చదవాలని గురు కుల పాఠశాలలకు పంపు తుంటారని విద్యా ర్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా బాగా చదివి మంచి మార్కులు సాధిం చాలన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని , విద్యార్థులు బాగా చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకో వాలన్నారు. ప్రభు త్వం విద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తుందన్నారు. విద్యార్థి బాగా చదివి ఆర్డీవోలు, కలెక్టర్లు స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులకు మంచి భోజనం అందిస్తే ఆరోగ్యం బాగుంటుందన్నారు. ఆరోగ్యం బాగున్నప్పుడే చక్కగా చదువుకుంటారని అని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి హాస్టల్ విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని చక్కటి మెనూ తయారు చేయించి ఆ మేను ప్రకారం భోజనాలు అందించడం సంతోషకరమన్నారు. అనంతరం విద్యార్థులు ప్రజాప్రతినిధులకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ హరి రాజు, ఎంఈఓ వెంకటేశం, ఎంపీడీవో ప్రకాష్, ప్రిన్సిపాల్ సావిత్రి, కౌన్సిలర్ అల్లం శ్రీను, నీలకంఠం, గాదె తిరుపతి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### షెడ్యూల్ కులాల వసతి గృహమును తనిఖీ చేసిన మాజీ జెడ్పిటిసి

**సూర్య కామారెడ్డి**



సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మండల షెడ్యూల్ కులాల గురుకులాల వసతి గృహమును కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి, పోసానిపేట్ గ్రామం మాజీ సర్పంచ్ గీరెడ్డి మహేందర్ రెడ్డి సందర్శించి విద్యార్థులతో మాట్లాడడం జరిగిందని తెలిపారు.విద్యార్థులకు సరి యగు విద్య, నాణ్యత గల భోజనం అందుతుందా అని తెలుసుకొని విద్యార్థులు మంచి ఉన్నతమైన చదువులు చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని సూచించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గురుకులాల వసతి గృహాలకు మంచి ఉన్నత విద్యను నాణ్యత గల భోజనం అందించడమే సీఎం రేవంత్ రెడ్డి ఉద్దేశమని తెలిపి మరియు గురుకులాల వార్డెన్ లతో విద్యార్థులకు మంచి విద్యను అభ్యసించి నాణ్యత గల భోజనం అందించాలనిఅధికారులను వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గీ రెడ్డి మహేందర్ రెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

### జెండర్ ఇక్వాలిటీపై అవగాహనా కార్యక్రమం


**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




మహిళలు జీవనో పాధి ద్వారా అనేక రంగాలలో ముందు ఒడాలని జల్ జీవన్ అండ్ ఉమెన్ ఎంప వర్మెంట్ సొసైటీ డైరెక్టర్ వెంకటలక్ష్మి అన్నారు. కామారెడ్డి జిల్లా రాజంపేట వినాయక గ్రామ సంఘం లో గ్రామ సంఘ సభ్యులకు, మహిళలకు అవగాహనా కల్పిస్తూ., జల్ జీవన్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ ద్వారా సంఘ సభ్యులతో ఈ సంస్థ ద్వారా చిన్న కుటీరా పరిశ్రమల ద్వారా మహిళలు అభివృద్ధి చెందేవిధంగా ప్రతి మహిళకు సహకారం చేయాలనీ అలాగే మహిళలు జెండరు ఈక్వాలిటీ అనేది మార్పు చెందాలని, మహిళలు జీవనోపాధి ద్వారా అనేక రంగాలలో ముందుండాలని ఈ సందర్భంగా అవగాహనా కల్పించారు. అలాగే మహి ళలు టైలరింగ్, పేపర్ ప్లేట్లు కాకుండా అరికే ఆకు ద్వారా టిఫిన్ ప్లేట్లు, టీ కప్స్, వాటర్ గ్లాసులు, వాటర్ బాటిల్స్ తయారు చేయాలని అన్నారు. అరికే ఆకు ద్వారా తయారు చేయడంలో ఈ సంస్థ ప్రతి మహిళకు ట్రైనిం గ్ ఇస్తూ అనేక రకాలుగా తోడుగా ఉండి వారికి జీవనోపాధి పెంపొందే విదంగా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు లక్ష్మి, శ్రీనివాస్, వి ఆర్ ఏ భవాని, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షుడు

**సూర్య- నవీపేట్**



మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్య క్షుడిగా గెలుపొందిన బిమర్తి మోహన్ మొదటి సారిగా స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని శనివారం నిజామా బాద్ తన నివాసంలో మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ మండల యూత్ ఉపాధ్యక్షుడు మోహన్ ను అభినందించారు. మండలంలో ప్రధానమైన సమస్యలు ఏవైనా ఉంటే నా దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.

### అన్ని మండలాల్లో నూతనంగా బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలి

**- బీజేపీ రాష్ట్ర సంఘటన కార్యదర్శి చంద్రశేఖర్**

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



బీజేపీ సభ్యత్వ నమోదు, క్రియాశీల సభ్యత్వ నమోదు, సంస్థాగత ఎన్నికలు, బూత్ కమిటీలు, మండల కమిటీ ల ఎన్నిక ల విషయమై సంఘటన పర్వ్ కార్యక్రమంలో భాగంగా నేడు బీజేపీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, అసెంబ్లీ కన్వీనర్ లు, మోర్చ అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర సంఘటన కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లా లోని అన్ని మండలాల్లో అర్హత సాధించిన బూత్ లలో నూతనంగా బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలనీ అన్నారు. ఒక బూత్ లో 100 ప్రాథమిక సభ్యత్వాలు అయితేనే బూత్ కమిటీ ఎన్నిక జరగాలనీ అన్నారు. బూత్ కమిటీల ఎన్నిక అనంతరం అందరి సమన్వయంతో మండల కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. బూత్ కమిటీలె పార్టీ కి పునాదులు అని బూత్ స్థాయిలో పార్టీ బలంగా ఉంటేనే అన్ని స్థాయిల్లో ఎన్నికలు గెలవగలము అని మహారాష్ట్ర లో పార్టీ అదే విధంగా గెలిచిందని అన్నారు. ఇప్పటి నుండే పార్టీని పటిష్ఠం చేసి రాబోయే అసెంబ్లీ ఎన్నికల నాటికి అధికారంలోకి రావాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తారా, రాష్ట్ర నాయకులు మురళీధర్ గౌడ్, నేరెళ్ల ఆంజనేయులు, బాణాల లక్ష్మరెడ్డి, రాజులు, కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, రాము, అసెంబ్లీ కన్వీనర్ లు లక్ష్మారెడ్డి, లింగారావ్, శ్రీనివాస్, నాయకులు మోటూరి శ్రీకాంత్ వేణు,బాలరాజు, సంతోష్ రెడ్డి, నెహ్యాల్, తదితరులు పాల్గొన్నారు.

### హ్యాండ్ బాల్ జిల్లా జట్టు ఎంపిక

**సూర్య మాక్లూర్**



మండలంలోని కల్లేడ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు బాలుర జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు జిల్లా హ్యాండ్ బాల్ ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్ తెలిపారు.జిల్లా జట్టుకు 12 మంది విద్యార్థులు ఎంపిక య్యారు.ఈ కార్యక్రమంలో రాజేష్, బాబూరావు,రమణ, మాధురి, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

### నిజామాబాద్ ఎమ్మెల్సీ కవితను కలిసిన బినోల సోసైటి చైర్మన్ హన్మండ్లు

**సూర్య నవీపేట్:**



మండలంలోని నాళేశ్వర్ గ్రామానికి చేందిన బినోల సోసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు తన పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్సీ కవితను హైదారాబాద్ తన నివాసంలో మర్యాద పూర్వ కంగా కుటుంబ సమేతంగా కలిసి ఆశిర్వదం తిసుకుని తిరుపతి ప్రసాదాన్ని అందజేశారు.

### యూనిఫామ్ డైట్ మెన్ ప్రోగ్రాం ప్రారంభం

**సూర్య మాక్లూర్**



మండలంలోని దాస్ నగర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో "యూనిఫాం డైట్ మెనూ ప్రోగ్రాం" ప్రారంభో త్సవన్ని శనివారం ప్రిన్సిపాల్ డా.ధాత్రిక వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్గా మాక్లూర్ డిప్యూటీ తహసిల్దార్ పద్మావతి విచ్చేసారు.ఈ సందర్భంగా ప్రిన్సి పల్ మాట్లాడుతూ కళాశాలలో ప్రతీరోజు పెడుతున్నటువంటి (డైట్) పోషకాహారం వాటి విలువల గురించి తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థు లకు తెలియజేసారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిప్యూటీ తహసీల్దార్ పద్మవతి మాట్లాడుతూ ప్రభుత్వం గురుకులాలలో విద్యార్థుల కాస్మెటిక్ చార్జీలు,డైట్ చార్జీలు పెంచారని విద్యార్థులకు తెలుపుతూ,గురుకులలలో అన్ని రకాల వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందజేస్తుందనీ వాటన్నింటినీ వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలని సభా ముఖంగా విద్యార్థులకు తెలిపారు.ఈ సందర్భంగా" కామన్ డైట్ ప్లాన్"( బానర్ )నీ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. విద్యార్థుల తల్లిదండ్రు లతో రకరకాల ఆటలు ఆడించి 'సూపర్ మామ్' కు బహుమతులు ఇచ్చారు. తర్వాత విద్యార్థులు తల్లులతో కలిసి సహపంక్తి భోజనం చేసా రు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.ఎం. సరిత,సూపరింటెం డెంట్ మహా లక్ష్మమ్మ,అధ్యాపకులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

### మహాత్మ జ్యోతిబాపూలేలో కామన్ డైట్ మెనూ ఆవిష్కరణ

**సూర్య, బీర్కూర్**



మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో శనివారం రోజు కామన్ డైట్మెనూ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి ప్రభు త్వం ప్రత్యేక అతిధి శేఖర్ హాజ రయి కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించి గురుకుల పాఠశాలను తనిఖీ నిర్వహించాడు .ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి పైకి ఎదగాలని గతంలో కన్నా మెస్ చార్జీలు పెంచడం వల్ల విద్యార్థులకు మెరుగైన భోజన వసతిని కల్పించవచ్చని ప్రతి ఒక్కరూ దృఢ సంకల్పంతో పాఠశాలలో మెదగాలని ఆయన తెలిపారు. అనంతరం పాఠశాలకు హాజరయిన విద్యార్థుల తల్లిదండ్రుల తో సమావేశం నిర్వహించి వారితో కలిసి భోజనాన్ని రుచి చూశాడు. ఈ కార్యక్రమంలో జ్యోతిబాపూలే ప్రిన్సిపాల్ శివకుమార్, ఉపాధ్యాయులు సరిత ,రూప, అరవింద్ ,సాయిలు , విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

### న్యూ కామన్ డైట్ మెనూను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాల విద్యార్థులకు పెంచిన డైట్, కాస్మొటిక్ చార్జీలకు గాను శనివారం కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండల పరిధిలోని బోర్లం మైనారిటీ రెసిడెన్షి యల్ బాలికల పాఠశాలలో న్యూ కామన్ డైట్ మెను ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు ప్రారంభించారు. పాఠశాల మెస్‌ను తనిఖీ చేసి



కూరగాయలను, పప్పులను, వంట సామగ్రిని పరిశీలించారు. అనం తరం బాలికలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ,గ్రామీణ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

### కానిస్టేబుల్‌ను సన్మానించిన పోలీస్ సిబ్బంది

**సూర్య- బిక్కనూర్**




మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహి స్తున్న కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రాకేష్ ఇటీవల వెలువడించిన గ్రూప్ ఫోర్ ఫలితా లలో జిల్లాలో మూడో ర్యాంకు వచ్చి రెవెన్యూ శాఖలో జూనియర్ అసి స్టెంట్గా ఉద్యోగం పొందినందున అతడిని శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లోపోలీస్ శాఖ నుండి నుండి రిలీవ్ చేస్తూ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐ సంపత్ కుమార్, ఎస్సై సాయికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

# విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

**సూర్య మోర్తాడ్**




ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని అప్పుడే ఆరోగ్యపరంగా దృఢంగా తయారవుతారని, విద్య ఎంత అవసరమో క్రీడలు కూడా విద్యార్థి దశలో అంతే అవసరమని రాష్ట్ర సహకార లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలను శనివారం పరిశీలించారు. పాఠశాలలో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులతో పాటు తల్లిదండ్రులతో కొద్దిసేపు ముచ్చటించారు. వసతి గృహంలో గల ప్రతి గదిని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలు నెలసరి ప్రభుత్వం సరఫరా చేస్తున్న నిత్యవసర సరుకులు నాణ్యమైనవిగా ఉంటున్నాయా లేదా అనే విషయంపై ఉపాధ్యాయ సిబ్బందిని , విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రభుత్వ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు వసతులు ఏ విధంగా ఉన్నాయనే విషయం పై దృష్టి పెట్టిందన్నారు. విద్యార్థులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించి మంచి విద్యావంతులను చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. అంతేకాకుండా కాస్మోటిక్ చార్జీలను 40 శాతం పెంచిందన్నారు. విద్యార్థులకు మెనూ సైతం కొత్త విధానాలతో అమలు చేయబోతున్నట్లు చెప్పారు. గతంలో నెల రోజుల పాటు ఒకే విధంగా మెనూ అమలు చేసేవారన్నారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొత్తగా ప్రవేశపెట్టిన మెనూ ద్వారా విద్యార్థులకు ఆరోగ్యకరమైన భోజన వసతులను కల్పించడం జరిగిందన్నారు. గతంలో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేయడంతో విద్యార్థులు నానా అవస్థలు పడ్డారన్నారు. గురుకుల పాఠశాలల్లో కనీసం మౌలిక వసతులు కల్పించడంలో విఫలం చెందారని విమర్శించారు. అనంతరం మండల రెవెన్యూ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యా ర్థులు క్రమశిక్షణతో చదివి మంచి విద్యావంతులు కావాలన్నారు. ఇటు ఉపాధ్యాయులకు అటు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి పెట్టాలన్నారు. అప్పుడే ప్రతి ఒక్కరూ ఆనందపడతారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీసీసీబి డైరెక్టర్ మోత్కు భూమన్న, ముత్యాల రాములు, గిర్మాజీ గోపి, లడ్డు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కన నివసిస్తున్న అనాథ కుటుంబానికి దుప్పట్లు పంపిణీ చేసిన కురుమ సాయిబాబా

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో వారం రోజులుగా చలి తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల వృద్ధులు చిన్నపిల్లలు బయట తిరగలేక పోతున్న సమయంలో రోజు బిక్షటన చేసి రోడ్డు పక్కన నివసిస్తున్న అనాథ కుటుంబం తల్లితోపాటు ఇద్దరు చిన్న పిల్లలు చలికి వణుకుతూ కప్పుకో వడానికి సరైన దుప్పట్లు లేక చాలా ఇబ్బంది పడుతు రాత్రిపూట చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆ పేద కుటుంబానికి శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా వారికి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కురుమ సాయిబాబా మాట్లాడుతూ రోడ్డు పక్కన నిద్రిస్తున్న అభాగ్యుల కుటుంబం చలితో ఇబ్బందులు పడుతుండడంతో వారికి దుప్పట్లు అందజేయడం ఎంతో సంతృప్తిని కలిగించిందని అన్నారు. ఒకవైపు చలి, మరోవైపు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులు ఎక్కువగా ఉన్నందున అనాథ కుటుంబానికి ఈ దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు సంతోష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ నాగేష్ నాయక్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు నాగం శ్రీనివాస్, శంకర్, సృజన్ గౌడ్, సర్దార్, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## రెంజల్‌లో గురువారం సంత ఏర్పాటు

**సూర్య రెంజల్**



మండల కేంద్రంలో ప్రతి గురువారం సంత (అంగడి) ను ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. శనివారం రెంజల్ మండల కేంద్రంలోని రామాలయంలో గ్రామస్తులు సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని గ్రామంలో ప్రతి గురువారం సంత(అంగడి) ను ఏర్పాటు చేయాలని నిర్ణయం చేపట్టారు. ఈనెల 19వ తేదీ గురువారం రోజున సంత (అంగడి) ప్రారంభించడం జరుగుతుందన్నారు. గ్రామస్తులకు అవగాహన కల్పించేందుకై కరపత్రాలను ఆవిష్కరణ చేసి, ఇంటింటికి అందజేసి తెలియజేశారు. సంతను నిర్వహించినట్లయితే గ్రామ అభివృద్ధి చెందడానికై సంత ను ఏర్పాటు చేయటం జరుగుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కరపత్రాల ఆవిష్కరణలో మాజీ సర్పంచ్ రమేష్ కుమార్, ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, కుల సంఘాల పెద్దలు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## 40% శాతం పెంచిన మెస్ ఛార్జీలు విడుదల

**సూర్య రెంజల్**



తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలోని విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీలను పెంచడం జరిగిందని తహసీల్దార్ శ్రవణ్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రభుత్వ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల మరియు వసతి గృహాన్ని తోపాటు వంటశాలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినటువంటి 40 శాతం పెంచిన మెస్ చార్జీల వివరాలను విడుదల చేశారు. విద్యార్థులకు మంచి నాణ్యమైనటువంటి భోజనాన్ని అందించేందుకై మరియు వారి సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని చార్జీలను పెంచడం సంతోషకరమన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా, ప్రభుత్వ పాఠశాలను రెసిడెన్షియల్ నడపడం జరుగుతుందని తాహసిల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అర్షియా నజ్మా, పాఠశాల ఉపాధ్యాయురాలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులను సన్మానించిన బార్ అసోసియేషన్

**సూర్య ఇందూరు**




తెలంగాణ ప్రభుత్వం ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందుకున్న తెలంగాణ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ అబ్దుల్ కవి, నిజామాబాద్ ఉర్దూ జర్నలిస్ట్ మహమ్మద్ అలీ ఖాన్‌లు శనివారం రోజు నిజామాబాద్ అసోసియేషన్ను సందర్శించి మర్యాదపూర్వకంగా అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్‌ను మర్యాదపూర్వకము కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారిని బార్ అసోసియేషన్ అధ్యక్షులు పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా భార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ ప్రొఫెసర్ అబ్దుల్ కవి ఉర్దూ పరిశోధన విమర్శ విభాగంలో నైపుణ్యం పొందిన సీనియర్ జర్నలిస్ట్ అహ్మద్ అలీ ఖాన్, ప్రొఫెసర్ అబ్దుల్ ఖవి యొక్క సేవలు ఎనలేనివని కొనియాడారు అందుకోరకే రాష్ట్ర ప్రభుత్వం వీరిని గుర్తించి లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు వారి వారి విభాగాల్లో ఇచ్చిందని ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు ఆర్థిక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి వసంత్ రావు ప్రభుత్వ న్యాయవాది వెంకటరమణ గౌడ్ న్యాయవాదులు పులి జైపాల్, యూనిస్ ఖాన్ సంతోష్.నాగ్ రవి బాబు శ్రీనివాస్, సురేష్, మంజిత్ సింగ్, అమీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దత్త జయంతి వేడుకలు

**సూర్య రెంజల్**



మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో దత్త పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని దత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం గ్రామంలోని దత్తాత్రేయ మందిరంలో ఉదయం నుండి అభిషేకాలు అర్చనలు చేపట్టి, యజ్ఞ హోమ కార్యక్రమాలను వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం దత్త పౌర్ణమి పురస్కరించుకొని దత్త జయంతి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించి, అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల సౌకర్యార్థం మేరకు గ్రామానికి చెందిన భక్తుడు ముందుకు వచ్చి అన్నదానాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ నిర్వాకులు, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కె.జి.బి.వి. సమగ్ర శిక్ష ఉద్యోగులకు తగు న్యాయం చేయాలి

**- టి.టి.యు. డిమాండ్.**


**సూర్య ఎల్లారెడ్డి**



సమ్మె చేస్తున్న కె.జి.బి.వి. సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి తగిన న్యాయం చేయాలని తెలంగాణ టీచర్స్ యూనియన్, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు యం.డి. ముజిబొద్దీన్ ఒక ప్రకటనలో కోరారు.ఆయన మాట్లాడు తూ గత 20 సంవత్సరాలుగా టీచింగ్, నాన్-టీచింగ్ ఉద్యోగులుగా చేస్తున్న వారి సేవలను గుర్తించి, రీ-ఎంగేజ్మెంట్ విధానమును ఎత్తి వేసి, వారి సర్వీసును క్రమబద్ధీకరించాలని, పే- స్కేల్ ఇవ్వాలని కోరారు.వారి న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే స్పందించి నెరవేర్చాలని డిమాండ్ చేసారు.

## పేద విద్యార్థులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

**సూర్య బిక్కనూర్**




పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. శనివారం మండల కేంద్రంలోని బీసీ బాలుర బసతి గృహంలో విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి బాలుర వసతి గృహం జిల్లాకే ఆదర్శంగా ఉందని, వసతి గృహంలో సమస్యలు ఏమైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ శ్రీనివాస్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారిని సునీత, స్థానిక గ్రామపంచాయతీ సచివాలయ కార్యనిర్వాహణ అధికారి మహేష్ గౌడ్, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**




విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి చెప్పారు. శనివారం మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో డైట్, కాస్మెటిక్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. వసతి గృహ సిబ్బంది కాస్మెటిక్ చార్జీలు విద్యార్థులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థినీలతో కలిసి ఆయన భోజనం చేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్వో శివప్రసాద్, వసతి గృహ అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రధానోపాధ్యాయ సంఘ అధ్యక్షుడిగా మండల ఎంఈఓ

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రధానోపాధ్యాయ సంఘ రాష్ట్ర అధ్యక్షులుగా, మండల విద్యా వనరుల అధికారి రేకులపల్లి రాజగంగారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం హైదరాబాదులో జరిగిన రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సమావేశంలో రాజా గంగారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల ఎంఈఓ రాజగంగారెడ్డి రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా సర్వ శిక్ష ఉద్యోగ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైద్య సంపత్ హర్షం వ్యక్తం చేశారు

# మారుమూల గిరిజన పల్లెలకు విద్యుత్ అందించడమే లక్ష్యం

## - విద్యుత్ శాఖ సర్కిల్ సూపర్డెంట్ ఇంజనీర్ శ్రావణ్ కుమార్

**సూర్య కామారెడ్డి,**



మారుమూల గిరిజన పల్లెలకు 100% విద్యుత్తు సరఫరా అందించాలని లక్ష్యం తో విద్యుత్ సంస్థ పనిచేస్తుందని విద్యుత్ శాఖ సర్కిల్ సూపర్డెంట్ ఇంజనీర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన పల్లెల్లో 30 ఎస్టి ఆవాసాలకు విద్యుత్ కనెక్షన్ కావాలని దరఖాస్తు చేసుకోగా ఇప్పటి వరకు 29 ఎస్పీ ఆవాసాలకు విద్యుత్ సరఫరాను చేస్తున్నట్లు తెలిపారు. ఆటో విశాఖ ఇబ్బందుల వల్ల ఒక్క ఆవాసానికి మాత్రమే విద్యుత్ సరఫరా కనెక్షన్ ఇవ్వలేదన్నారు అటవీ శాఖ నుండి ఆమోదం పొందిన వెంటనే విద్యుత్ కనెక్షన్ ఇస్తామన్నారు. నార్త్ అండ్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ కామారెడ్డి సర్కిల్ పరిధిలో ఎస్ టి ఎస్ డి ఎఫ్ నిధుల కింద ఇప్పటి వరకు 29 ఎస్టి ఆవాసాలకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా అందిస్తున్నామని ఎస్ ఈ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఇందులో ప్రతిపాదించిన 30 ఎస్టి ఆవాసాలకు 29 పూర్తి చేసినట్లు తెలిపారు. ఎన్ పి డి సి ఎల్ గిరిజన పల్లెల్లో 100% విద్యుదీకరణ పూర్తి చేయడానికి అనేక చర్యలు తీసుకుందని తెలిపారు మిగిలిన వాటికి అటవీ శాఖ నుంచి అనుమతులు రాగానే విద్య ప్రతిపాదికన పూర్తి చేస్తామన్నారు అన్ని మారుమూల గిరిజన పల్లెలకు విద్యుత్ అందించడమే తమ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు అందుకు కావలసిన చర్యలు అన్నీ తీసుకుంటున్నామని వివరించారు విద్యుత్ అందించడం వల్ల అన్ని రంగాలు అభివృద్ధిలో ముందుకు వెళ్తాయని అన్నారు ఎస్ టి ఆవాసాలకు విద్యుత్ శాఖ పెద్దపీట వేస్తుందని అన్నారు వారు ఆర్థికంగా సామాజికంగా ఎదిగటానికి ఎంతగానో దోల్దపడుతుందని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు లైన్లు వేరు ఏం చోట సోలార్ విద్యుత్ అందుబాటులో ఉందని తెలిపారు ప్రతి ఒక్క పల్లె విద్యుత్ వెలుగులతో విరజిల్లాలని లక్ష్యంగా పెట్టుకొని అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కంకణబద్ధులై పని చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రతి పల్లెకు విద్యుత్ అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా లేని పల్లె ఉండ కూడదనే ఉద్దేశంతో పని చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ డీఈలు, ఏడీఈలు, ఎలక్ట్రిసిటీ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్లు, పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన యువకుడికి దేహశుద్ధి

**- సాటపూర్ సంతలో సంఘటన**

**- అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**సూర్య రెంజల్**



అభం శుభం తెలియని బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన యువకునికి దేహశుద్ధి చేసిన సంఘటన చోటుచేసుకుంది. స్థానిక సమాచారం మేరకు వివరాల్లోకి వెళ్తే రెంజల్ మండలంలోని సాటాపూర్ సంతలో శనివారం యాచకురాలైనటువంటి బాలికపై గుర్తుతెలియని యువకుడు అత్యాచారం యత్నానికి పాల్పడినట్లు కనిపించడంతో సంతలోకి వచ్చిన మహిళలు గుర్తించి యువకుడిని పట్టుకొని దేహశుద్ధి చేశారు. బాలికను స్థానికులు విచారించగా యువకుడు తనకు డబ్బులు ఇచ్చి, అత్యాచార యత్నానికి పాల్పడ్డాడని తెలపడంతో ఆగ్రహించిన స్థానికులు యువకుడికి దేహశుద్ధి చేపట్టారు. యువకుడు మహారాష్ట్రలోని ధర్మబాద్ చెందిన వ్యక్తిని సంతలో వ్యాపారం చేసుకోవడానికి వచ్చానని చెబుతున్నాడని స్థానికులు తెలిపారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. బాలికకు సంబంధించిన కుటుంబీకులతో పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లారు. ఎస్సై వివరణ కోరగా యువకుడ్ని అదుపులోకి తీసుకున్నామని, బాలికను మహిళా కానిస్టేబుల్తో విచారణ చేపట్టడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అండగా ఉంటుంది

**- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ**

**సూర్య కామారెడ్డి /బీబీపేట్**



కామారెడ్డి జిల్లాలోని బిబిపేట మండలం శేరిబీబీపేట్ గ్రామానికి చేందిన లక్ష్మీనారాయణ కుమార్తె చైత్ర అనారోగ్యంతో బాధపడుతూ అపరేషన్ చేయవలసిందని చెప్పగానే వాళ్ల కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున కాంగ్రెస్ నాయకులను సంప్రదించగా వెంటనే ప్రియతమా నాయకుడు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి విషయం చెప్పడంతో వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్తో మాట్లాడి చైత్ర కి ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం 1,00,000/-రూపాయల ఎల్.ఓ.సి ఇవ్వడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## యూత్ కాంగ్రెస్‌ను మండలంలో మరింత బలోపేతం చేస్తా

**సూర్య- బిక్కనూర్**



మండలంలో యూత్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు యూత్ కాంగ్రెస్ నాయకులు సహకరించాలని, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ చెప్పారు. శనివారం నూతన యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా విజయం సాధించిన శ్రీరామ్ వెంకటేష్ ను మండలంలోని జంగంపల్లి యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నీరుడి బాబు ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహులు యాదవ్, మాజీ ఎంపీటీసీ రామస్వామి, నాయకులు బాలయ్య, రవి, కార్తీక్, అమీన్, ప్రవీణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ లోక్ అదాలత్ ఇచ్చే తీర్పులే తుది తీర్పులుగా ఉంటాయి

**- సివిల్ జడ్జి హారిక**

**సూర్య ఎల్లారెడ్డి**



రాజీ చేసుకునే కేసులను జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించు కోవాలని ఎల్లారెడ్డి సివిల్ జడ్జి హారిక తెలిపారు శనివారం ఎల్లారె డ్డి సివిల్ కోర్టులో మహిళ న్యాయమూర్తి హారిక జాతీయ లోక్ ఆదాలత్ నిర్వహించారు ఈ సందర్భంగా జడ్జ్ హారిక మాట్లాడుతూ కక్షిదారులు రాజీపడే కేసులను జాతీయలోక్ అదాలత్ లో ఇచ్చే తీర్పులు తుది తీర్పులు గా ఉంటాయని ఆమె అన్నారు క్రిమినల్ కేసులు 81, కుటుంబ తగాదాల కేసులు 4, సైబర్ నేరాలు 11, పీటీ కేసులు 904, ఆప్కారి శాఖ కేసులు 4, పరిష్కరించినట్లు తెలిపారు క్రిమినల్ కేసులు .81వుండగా లో 1,16.800 . ఆప్కారి శాఖ లో 4 వుండగా 20.000 వెలు పిటి కేసులు .904 వుండగా 85.వేలు రూపాయలు, సైబర్ నేరాలు 11 వుండగా1,74, 253 రూపాయల జరిమానాలు విధించినట్లు తెలిపారు, పలు కేసులను సామరస్యంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, గోపాల్ రావు, నామ శ్రీకాంత్, పద్మ పండరి నాగం సాయిబాబా, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్, ఆప్కారి శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ షాకీర్ హైమద్, ఇన్స్పెక్టర్ బొజ్జా మహేష్, ఆప్కారి శాఖ సబ్ ఇన్స్పెక్టర్, ఆయా సివిల్ కోర్టు సిబ్బంది రాజమోహన్, తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 17న చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

**- యూనియన్ ప్రధాన కార్యదర్శి జంగం గంగాధర్**

**సూర్య-నవీపేట్**



మండల కేంద్రంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మండల కమిటీ సమావేశం ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జంగం గంగాధర్ హాజరై మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులు గత ఐదు ఆరు నెలల నుండి వేతనాలు రాక ఆకలితో అలుమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం 21 వేల రూపాయలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జీవో 51ని సవరణ చేసి కారోబార్లను సహాయ కార్యదర్శులుగా అర్హత కలిగిన వారిని కార్యదర్శులుగా పదోన్నతులు కల్పించాలని అన్నారు. పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని 14 డిమాండ్లతో చలో హైదరాబాద్ ఈనెల 17న ఇందిరాపార్క్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు దేవకి కారోబార్ యూనియన్ అధ్యక్షులు మీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురు కుల బాలుర పాఠశాలలో కాస్మోటిక్ కామన్ కిట్లను పంపిణీ చేసిన అడిషనల్ కలెక్టర్ విక్టర్

**సూర్య ఎల్లారెడ్డి**



జిల్లా అడిషనల్ (రెవెన్యూ) కలెక్టర్ విక్టర్ శనివారం ఎల్లారెడ్డి లోని మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించారు. ప్రభుత్వం ఇటీవల పెద్ద మొత్తంలో 40 శాతం మెస్ చార్జీలు పెంచిన నేపథ్యం లో రూపొందించిన కామన్ మెనూను విడుదల చేశారు.మైనార్టీ హెడ్ ఆఫీస్ నుండి విడుదలైన కాస్మోటిక్ కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం తాసిల్దార్ అల్లం మహేందర్ కుమార్ తో కలిసి పాఠశాల తరగతి గదులు కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్, మలమూత్ర శాలలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతిరోజు భోజనం అందించడంతో పాటు నాణ్యమైన విద్య అందించాలని ప్రిన్సిపల్ రఫత్ ను అదనపు కలెక్టర్ విక్టర్ ఆదేశించారు, విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు బోధన, బోధ నేతర, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు భోజనం వడ్డించిన విద్యాశాఖ అధికారి

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లాలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు విద్యార్థిని విద్యార్థులకు స్వయంగా తన చేతులతో విద్యార్థులకు అన్నం వడ్డించారు. గత ఐదు రోజులుగా సమగ్ర శిక్షణ ఉద్యోగులు సమ్మెలో ఉండడంతో విద్యార్థులకు ఇబ్బందులు కలవకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు ఈ సందర్భంగా విద్యాలయాన్ని తనిఖీ నిర్వహించారు.ఆయన వెంట విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు పెంచింది విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**- మండల ప్రత్యేక అధికారిణి రత్నం.**

**సూర్య నాగిరెడ్డి పేట్**



ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు, రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల ప్రత్యేక అధికారిణి రత్నం సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం ఆమే స్థానిక ఎంపీడీవో ప్రభాకర్ చారి తో కలిసి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్ ను తనిఖీ చేశారు. అనంతరం హాస్టల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీల గురించి విద్యార్థులకు వివరించారు. 2017 నుంచి విద్యార్థులకు డైట్ చార్జీలు పెరగలేదని ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచిందని ఆమె తెలిపారు. డైట్ చార్జీలతో పాటు విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలను సైతం పెంచిందన్నారు. హాస్టల్లో చదువుతున్న విద్యార్థులు చదువు పైన ప్రత్యేక దృష్టి సారించి పరిక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ చారి, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ ప్రకాష్, జూనియర్ అసిస్టెంట్ అరుణ్, హాస్టల్ వార్డెన్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ వసతి గృహాలకు వసతులు

**- ఎంపీడీవో నరేష్ సూర్య ,లింగంపేట్**




కార్పొరేట్ స్థాయిలో వసతి గృహాలకు కాంగ్రెస్ ప్రభుత్వం వసతులు కల్పిస్తుందని లింగంపేట ఎంపీడీవో నరేష్ పేర్కొన్నారు.మెస్ చార్జీల పెంపుదల ఉత్సవాల్లో భాగంగా శనివారం లింగంపేట మండల కేంద్రంలోని పలు వసతి గృహాలను అధికారులు సందర్శించారు.మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలను ఎంపీడీవో నరేష్ మైనార్టీ జూనియర్ కళాశాల బీసీ గురుకులం రెసిడెన్షియల్ పాఠశాలను ఎమ్మార్వో నరేందర్ లు సందర్శించి విద్యార్థులకు డైట్,కాస్మోటిక్ చార్జీలు పెంపుదల ఉత్సవాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాల అనంతరం డైట్ చార్జీలను 40 శాతం 16 సంవత్సరాలకు కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచడం సంతోషకరమన్నారు.ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని విద్యార్థుల వసతులు కల్పించాలని ఉద్దేశంతో పెంచుతుందన్నారు. కార్పొరేట్ పాఠశాలల తరహాలో విద్యార్థులకు మౌలిక వసతితో పాటు పౌష్టికాహారం అందిస్తుందన్నారు.విద్యా వ్యవస్థను బలపరచడం కోసం ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఉజ్వల భవిష్యత్తుకు మంచి పునాది వేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఎస్సీ బాలుర వసతిగృహం ఎంఈఓ షౌకత్ అలీ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్లు వెంకట్ రాములు,మధుసూదన్ రావు, మంజుల,ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.